ప్రకాశం జిల్లా తేది: 29.07.2022

120 కేసుల్లో నిందితులుగా ఉన్న అంతర జిల్లా ఘరానా దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ప్రకాశం జిల్లా పోలీసులు

నిందితులను అరెస్ట్ చేయటం చేసి చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు

చోరీ సొత్తు విలువ సుమారు రూ. 7,40,000

గతంలో 16 సం.లు జైలు శిక్ష అనుభవించి, అలాగే సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 120 కేసులు లో ముద్దాయిలుగా ఉండి, మంచి వ్యక్తులుగా సమాజంలో నటిస్తూ మళ్ళీ మళ్ళీ దొంగతనములకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా దొంగలను ప్రకాశం పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు.

కొండపి పోలీస్ స్టేషన్ Cr.No. 57/2022 U/S 457, 380 I.P.C.

NAMES OF THE ACCUSED ARRESTED

1. మారుబోయిన మాల్యాద్రి @ మాలి S/o సద్గురు మూర్తి, వయస్సు 56 సం. లు, కులం యాదవ, యాదవపాలెం, బిట్రగుంట గ్రామం, బోగోలు మండలం, నెల్లూరు జిల్లా.

2.జొన్నలగడ్డ శ్రీనాథ్ S/o నరసింహారావు, 28 సం.లు, మాల, SC కాలని, తాళ్లూరు గ్రామం, బోగోలు మండలం, నెల్లూరు జిల్లా.

నెల్లూరు జిల్లా లోని బోగోలు మండలంకి చెందిన పై ఇద్దరు ముద్దాయిలు చాలా కాలము నుండి దొంగతనములు చేయుటకు అలవాటు పడి, దొంగతనము చేసిన సొమ్ముతో జల్సాలు చేస్తూ ఎలాంటి కష్టం పడకుండా అల్లరి చిల్లరిగా తిరుగుతూ ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని నెల్లూరు, విజయవాడ, తూర్పు గోదావరి, చిత్తూరు, తిరుపతి, గుంటూరు మరియు ప్రకాశం జిల్లా పోలీసులు పలు దొంగతనముల కేసులలో వారిద్దరిని గతంలో పలుమార్లు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారు. వారు జైలుకు వెళ్ళిన ప్రతి సారి వారి కేసులు పూర్తి అయ్యే వరకు జైలులోనే గడిపి, జైలు నుండి బయటకు రాగానే తిరిగి మరలా యధావిధిగా దొంగతనములకు పాల్పడుతూ ఉన్నారు.

అలా మొదటి ముద్దాయి సుమారు 16 సం,లు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చి, సుమారు 6 సం.లు మంచి వ్యక్తిగా సమాజం లో తిరుగుతూ మరల గత 6 నెలల నుండి నేరాలు చేస్తూ 2022 సం.లో జూన్ నెల

నందు కొండపి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న వెంకన్నపాలెం గ్రామం నందు దొంగతనం చేసినాడు. పిర్యాదు మేరకు కొండపి పీస్ లో కేసు నమోదు చేసినారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి ఆధ్వర్యంలో కొండపి సీఐ శ్రీనివాసరావు  మరియు SI లు  కలసి ముమ్మర దర్యాప్తు చేసి నిందితులను తేదీ: 28/07/2022 సాయంత్రం సుమారు 18.30 గంటల సమయంలో  కొండపి లోని కామేపల్లి సెంటర్ వద్ద అరెస్ట్ చేసినారు.

పై ఇద్దరు చేసిన నేరముల వివరములు:

1.వింజమూరు పోలీస్ స్టేషన్ Cr.No.65/2022 u/s 457, 380 IPC

2. కొండపి పోలీస్ స్టేషన్ Cr.No.42/2022 u/s 457, 380 IPC

3.కలిగిరి పోలీస్ స్టేషన్ Cr.No.65/2022 u/s 457, 380 IPC

4.వింజమూరు పోలీస్ స్టేషన్ Cr.No.87/2022 u/s 457, 380 IPC

5.కొండపి పోలీస్ స్టేషన్ Cr.No.57/2022 u/s 457, 380 IPC

6.తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ Cr.No.330/2022 u/s 379 IPC

నిందితుల నుండి పై నేరములకు సంబంధించి చోరీ సొమ్ము సుమారు 84 గ్రాముల బంగారు నగలు, సుమారు అర KG వెండి ఆభరణాలు, ఒక హోండా స్కూటీ, UHD LED TV మరియు నగదు రూ.80,000/- అలాగే పై ముద్దాయిలు నేరంకి ఉపయోగించే రెండు  స్కూటీలు, ఇనుపరాడ్, స్క్రూ డ్రైవరు, కట్టింగ్ ప్లేయర్ లను స్వాదిన పరుచుకోవడం జరిగినది. చోరీ సొత్తు విలువ సుమారు రూ. 7,40,000

పై నేరములు చేసిన ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన కొండపి సి.ఐ. మాతంగి శ్రీనివాసరావు గారిని, కొండపి యస్.ఐ. K.రామకృష్ణ గారిని, మర్రిపూడి యస్.ఐ అంకమారావు, పొన్నలూరు యస్.ఐ రమేష్ బాబు గారిని మరియు కొండపి సర్కల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ  గారు ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్ ను అందచేసినారు.


POLICE
POLICE




POLICE